www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | మంగళవారం 03 ఫిబ్రవరి 2026 | వెల: రూ.5/ | పేజీలు: 08 | సంపుటి:01 సంచిక: 249



# నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

**అలా చేసినప్పుడు విచారణ తప్పదు.. బీఆర్ఎస్ నేతలపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

**అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని వ్యాఖ్య**

**నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదన్న ముఖ్యమంత్రి**

**బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని వ్యాఖ్య**

హైదరాబాద్: రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. పశ్నించవద్దని మీరెలా అంటారు అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు



చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు

ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా

కెసిఆర్ విచారణ తరవాత ప్కటనపై హరీష్ రావు అభ్యంతరం

2లో..

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది

ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



2లో..

# ఫోన్ ట్యాపింగ్.. కల్పిత కథ



**అక్రమ విచారణలతో దృష్టి మళ్లింపు రాజకీయాలు**

**ఏపీ జలదోపిడీకి సీఎం సహకారం**

**మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్**

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు మేలు చేకూర్చే పనులేవీ చేయలేదని, అన్ని రంగాల్లోనూ విఫలమైందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అబద్ధపు ప్రచారాలు, అక్రమ విచారణలతో దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన కేసీఆర్‌ను విచారణ పేరిట గంటల తరబడి కూర్చోబెట్టడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ధ్వజమెత్తారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు ఏ వ్యాపారవేత్తగానీ, ఏ నటిగానీ ఫిర్యాదు ఇవ్వలేదు. ఇదంతా ఒక కల్పిత కథ. 'బ్లాక్‌మెయిల్' అంటూ భారాస మీద ఆరోపణలు చేసేముందు పీసీసీ అధ్యక్షుడు ఒకసారి పునరాలోచించుకోవాలి. భావప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇకనైనా వైఖరి మార్చుకోవాలి' అని సూచించారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్ సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పెట్టుబడులు, దావోస్ సహా అన్ని ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అసెంబ్లీలో చర్చపెట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భారాస ఘనవిజయం సాధించబోతోందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ రోజులు మళ్లీ గుర్తొచ్చాయి"కేసీఆర్‌ను సిట్ విచారించిన సమయంలో.. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రోజులోనే దాదాపు 7వేలకు పైగా గ్రామాల్లో భారాస శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. హైదరాబాద్ సహా అన్ని పట్టణాల్లో బైక్ ర్యాలీలు, ఆందోళనలు జరిగాయి. వీటిని చూస్తుంటే తెలంగాణ ఉద్యమ రోజులు మళ్లీ గుర్తొచ్చాయి. తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం జాతర నిర్వహణలోనూ ప్రభుత్వం విఫలమైంది. ఒక మంత్రి కారు అద్దాలను ప్రజలు ఆగ్రహంతో పగలగొట్టే పరిస్థితి వచ్చిందంటే.. ఏస్థాయికి నిర్వహణ దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. దోపిడీలు, లూఠీలు, హత్యలు పెరిగిపోయి రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. జలవనరులు, భూములు, బొగ్గ గనులను కాపాడటంలోనూ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. తన పాతబాస్ చంద్రబాబుకు, కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి దాసోహమవుతున్నారు. బనకచర్ల, నల్లమలసాగర్ వంటి కీలక అంశాల్లో తెలంగాణ ప్రయోజనాలు శాశ్వతంగా దెబ్బతినేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.



## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

న్యూఢిల్లీ: బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టుల తోపాటు నిధుల కేటాయింపులనువివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ - బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ - చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ - పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026-27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు.అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# వాణిజ్య ఒప్పందానికి ఓకే

- భారత్‌పై సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తున్నాం
- మా వస్తువులపై సున్నా సుంకాలకు, రష్యా చమురు నిలిపివేతకు ఆ దేశం అంగీకరించింది
- మోదీ నాకు గొప్ప స్నేహితుడు
- ప్రధానితో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన
- 25 శాతం అదనపు సుంకాలూ ఉండబోవన్న శ్వేతసౌధం
- ట్రంప్‌నకు 140 కోట్ల మంది తరఫున కృతజ్ఞతలు.. సుంకాల తగ్గింపుపై మోదీ
- వాణిజ్య ఒప్పందాన్ని ప్రస్తావించని ప్రధాని



ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

2లో..

## కులం కాదు..గుణం చూసి ఓటేయండి

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో..



2లో..

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కులం కాదు..గుణం చూసి ఓటేయండి

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు.



మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

హైదరాబాద్: గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.
హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

హైదరాబాద్: చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి



రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు
ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు.

## ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

విజయవాడ: ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి



అంటూ్గ ÷ర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర్గ ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు



తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

## భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

### ఆర్మీ మాజీ చీఫ్ నరవణెలి పుస్తకంలో వెల్లడి

### సభలో మాట్అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్

న్యూఢిల్లీ: భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీఫ్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

## నరవణె పుస్తకంలోని వ్యాఖ్యల ఉల్లేఖన

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో సోమవారంనాడు గందరగోళం తలెత్తింది. విపక్ష నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి రాసిన పుస్తకంలోని ఒక వాక్యాన్ని ప్రస్తావించడంతో గందరగోళం చెలరేగింది. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నరవణెళి పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని, ప్రచురితం కాని పుస్తకం నుంచి వ్యాఖ్యలను పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌లో ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. స్జబెక్ట్‌పై మాట్లాడాలన్నారు. రాజ్‌నాథ్ సింగ్ లేవనెత్తిన అభ్యంతరాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమర్థించారు. 'మ్యాగజైన్ ఏదైనా రాయవచ్చు. పుస్తకం అధికారికంగా ప్రచురితం కానప్పుడు దానికి విశ్వసనీయత ఉండదు' అని అన్నారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంటరీ విధివిధానాలను పాటించాలని సూచించారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని ఆ పుస్తకం ఎక్కడుందో చూపించాలని అడిగారు. ప్రతిపక్ష నేతగా మీరు ఆరోపణలు చేస్తున్నారే కానీ సభ నిబంధనలను పాటించడం లేదన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. దీంతో రాహుల్ వెంటనే స్పందించారు.

## వాణిజ్య ఒప్పందానికి ఓకే



"ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం.

దిల్లీ: భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం(ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి.శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాల తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా– ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తిమేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసంపన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని మోదీ వివరించారు.

## కావాలనే ఎపిలో అల్లర్లకు వైసిపి కుట్ర

న్యూఢిల్లీ: ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురంధేశ్వరిలు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్న కుట్రలు బయటపడ్డాయని అన్నారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్్గ ÷ర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బ్జడెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బ్జడెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి వ్యాఖ్యలున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు తల్లిని అవమానించే విధంగా అంబటి మాట్లాడారని ఆగ్రహించారు. మహిళా లోకం కూడా ఆయన వ్యాఖ్యలను సహించదని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను సభ్యసమాజం గర్హిస్తుందన్నారు.

## జోగిరమేశ్, అంబటిలపై దాడి ఏ రకమైనా ప్రజాస్వామ్యం

విజయవాడ: మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ఘటనలో టీడీపీ గూండాలకు పోలీసులకు రక్షణగా నిలిచారని వైఎస్సార్‌సీపీ సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగంటల పాటు పోలీసుల సమక్షంలో అరాచకం రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిపై పరామర్శించేందుకు జోగి రమేష్ ఇంటికి సజ్జలతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. దాడికి సంబంధిచిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. గుంటూరు పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారు. గుంటూరులో టీడీపీ గూండాలు ఏం చేశారో రాష్ట్రప్రజలు చూశారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణగా ఉన్నారు. అంబటిని కలిసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు యత్నించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నేతల్ని అడ్డుకున్నారు. మాజీ హోంమంత్రి ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదు. బాధితుడినే పోలీసులు అరెస్టు చేశాను. మా నేతలను ఎస్పీ కార్యాలయంలో ఎదుట గంట సేపు ఎదురు చూయించారు. ప్లాన్ ప్రకారం అంబటి రాంబాబు,జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. టీడీపీ గూండాలను పోలీసులు కంట్రోల్ చేస్తున్నట్లు యాక్ట్ చేశారు. జోగి రమేష్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని సజ్జల ప్రశ్నించారు. బటి,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన గూండాలపై కేసులు పెట్టలేదు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టలేదు. కూటమి నేతల అరాచకాల్ని ఎదుర్కొంటాం. కూటమి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నేతల్ని బెదిరింపులు, దాడులు చేసి బెదిరించాలని అనుకోవద్దు. అలా అనుకుంటే భ్రమే అవుతుంది'అని వ్యాఖ్యానించారు.



# మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

**24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక**

**22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900**

**రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర**



హైదరాబాద్: బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

# మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం,÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్ధ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి

గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు.

కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మది మృతి

**ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు**



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేథం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం.



**దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి**

**ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం.**

**మున్సిపల్ ఎన్నికల వేళ దేవరకొండ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.**

**దేవరకొండ ఫిబ్రవరి 2 ( వార్త వేదిక సూర్య):-**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు దేవరకొండ పట్టణంలోని 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇలియాస్ తల్లి ఇశ్రాత్ జహా తో పాటు 30 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇలియాస్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,పి ఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పున్నబోయిన సైదులు, నాయకులు పాప నాయక్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్,సద్దాం కాలిం, అన్వార్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ ఇతరు లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బి ఆర్ఎస్ లో చేరిక





**దేవరకొండ ఫిబ్రవరి 2 (వార్తా వేదిక సూర్య ):-**

దేవరకొండ పట్టణంలో 11వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ యువ నాయకుడు తౌఫిక్ ఖాద్రి దేవరకొండ పట్టణంలో,18వ వార్డుకు చెందిన మురారి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుల, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ కిషన్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు

## నాంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏరెడ్ల నారాయణరెడ్డి ఎన్నిక

**నాంపల్లి, ఫిబ్రవరి 02:(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల సర్పంచుల ఫోరం నూతన మండల అధ్యక్షుడిగా నెవిళ్లగూడెం గ్రామ సర్పంచ్ ఏరెడ్ల నారాయణరెడ్డి నియమితులయ్యారు. మండలంలోని సర్పంచులందరి ఏకాభిప్రాయంతో ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఏరెడ్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని పోరాడుతానని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలోనూ, పంచాయతీల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నారాయణరెడ్డి నియామకం పట్ల మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## నాంపల్లిలో జనసంద్రం వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

**నాంపల్లి, ఫిబ్రవరి 02:(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక చైతన్యంతో ఉప్పొంగాయి. సోమవారం జరిగిన స్వామివారి రథోత్సవంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిర్మల వెంకటయ్య, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.రథోత్సవ వేడుకను కళ్లారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో నాంపల్లి పురవీధులన్నీ జనసంద్రమయ్యాయి. భక్తులు రథం వెళ్లే దారిపొడవునా స్వామివారికి హారతులు ఇచ్చి, కాయాకర్పూరం సమర్పించారు .సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గారు గ్రామ పాలకవర్గం తో కలిసి రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరి యాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాల మధ్య రథం ముందుకు సాగుతుంటే భక్తి పారవశ్యం వెల్లివిరిసింది



# ఆపరేషన్ స్మైల్..రికార్డ్ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి కల్పించిన నల్లగొండ పోలీసు శాఖ

### ఒక్క జనవరి నెలలో 92 కేసులలో 118 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత జిల్లా ఎస్పీ

నల్లగొండ , ఫిబ్రవరి 2 (వార్తా వేదిక సూర్య )



పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 118 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడిందని జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వీధిబాలలను, ఇటుకబట్టీ లో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని, ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో అడిషనల్ ఎస్పీ రమేష్, పోలీస్ శాఖ ఏ.హెచ్.టి.యు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జనవరి నెలలోనే 92 కేసుల్లో 118 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 105 మంది బాలలు 13 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు. బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బాలకార్మికులు రెస్క్యూ చేసి కాపాడిన ఏ. హెచ్.టి.యు సిబ్బంది,సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించారు.

# మమతను చంపితేనే నగేష్ నావాడు అవుతాడని చంపేశా: పోలీసుల ఎదుట సుజాత ఒప్పుకోలు."

### అక్రమ సంబంధం కోసం అమానుషం -- తల్లి, పసికందు సజీవ దహనం!

### నాంపల్లి సీఐ డి రాజు, ఎస్సై కె లింగారెడ్డి,

నాంపల్లి (కేతపల్లి), ఫిబ్రవరి 02:




నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కేతపల్లి గ్రామంలో అక్రమ సంబంధానికి అడ్డొస్తుందని ఒక ఇల్లాలుని, ఆమె చంకలో ఉన్న పసిగుడ్డును అత్యంత పాశవికంగా పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటన నాంపల్లి మండలంలోని కేతపల్లి గ్రామంలో కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు మీసాల సుజాత పోలీసులకు లొంగిపోవడంతో ఈ ఘోరానికి సంబంధించిన దిగ్భ్రాంతికర నిజాలు వెలుగులోకి వచ్చాయి.కుటుంబంలో చిచ్చు రేపిన అక్రమ సంబంధం పోలీసుల కథనం ప్రకారం.. కేతపల్లికి చెందిన నగేష్‌తో నిందితురాలు సుజాతకు గత కొంతకాలంగా అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం నగేష్ భార్య మమతకు తెలియడంతో కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, నగేష్ తన తప్పు తెలుసుకొని సుజాతను దూరం పెట్టాడు. అప్పటి నుండి భార్య పిల్లలతోనే ఉంటున్న నగేష్, సుజాత ఫోన్ కాల్స్ కూడా ఎత్తడం మానేశాడు.

పథకం ప్రకారం ఘాతుకం

నగేష్ తనను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నాడని, మమతను చంపేస్తేనే అతను తనకు దక్కుతాడని సుజాత భావించింది. ఈ క్రమంలో జనవరి 31న ఒక ప్లాన్ ప్రకారం కిరాణా షాపులో పెట్రోల్ కొనుగోలు చేసింది. పెట్రోల్‌తో నిప్పు అంటించినప్పుడు ఒకవేళ ఆమె తప్పించుకుంటే దాడి చేసేందుకు సిద్ధంగా కత్తిని, కారంపొడిని కూడా వెంట తెచ్చుకుంది. మమత ఇంటి ముందు ఉండగా ఒక్కసారిగా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు అంటించింది.తల్లితో పాటే పసివాడు బలి ఈ ఘోర ప్రమాదంలో మమత తీవ్రగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. దురదృష్టవశాత్తు ఆ సమయంలో మమత చంకలో ఉన్న చిన్న కుమారుడు అద్విక్ నందన్‌కు కూడా మంటలు అంటుకున్నాయి. బాలుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.కోర్టుకు నిందితురాలు

తల్లిని, పసివాడిని బలితీసుకున్న సుజాత పోలీసు స్టేషన్‌లో లొంగిపోవడంతో ఆమెను అరెస్ట్ చేసినట్లు నాంపల్లి సి.ఐ. డి రాజు, ఎస్సై కె లింగారెడ్డి,తెలిపారు. నిందితురాలిపై హత్య కేసు నమోదు చేసి, జ్యుడిషియల్ రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలి

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య

నల్లగొండ , ఫిబ్రవరి 2 (వార్తా వేదిక సూర్య )




శ్రమ, శక్తి, నీతి పేరుతో దేశ కార్మిక వర్గ శ్రమశక్తి ని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు, మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యాలయం శ్రామిక భవన్ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ ..29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి కొడులు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని అన్నారు. లేబర్ కోడులలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి మరో వర్గం కట్టుబడి ఉండాలని బిజెపి కోరుకుంటుందని ఇవే అంశాలు దీనిలో పొందుపరిచారని అన్నారు. కోడుల వలన కార్మికుల బతుకులు ఉజ్వలంగా ఉంటున్నాయని, ఆత్మ నిర్బర్ లో భాగంగా కొత్త హక్కులు కల్పిస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమని, చట్టాల స్థానంలో కొడులు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్లు వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కు,పని గంటలు పెంచి కార్మిక వర్గం పై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15000 వేలు వేతనం పొందే కార్మికులు,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులు కార్మికులుగా గుర్తించబడరని అన్యాయం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా దూరం చేయనున్నారని విమర్శించారు. వేతనాల పెంపు యాజమాన్యాల దయాదాక్షణలపై ఆధారపడే విధంగా దీనిలో చేర్చారని దుయ్యబట్టారు. కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ,చట్టాలను కాలరాస్తున్నారని లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, ఉపాధ్యక్షులు గద్దపాటి శంకర్, నాయకులు రావుల వీరేష్, దాసరి నర్సింహ, వెంకన్న, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి - ఎర్ర కృష్ణ జాంభవ్

దేవరకొండ ఫిబ్రవరి 2( వార్త వేదిక సూర్య):-

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, పట్టణాల్లో సుస్థిరమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కొనసాగాలంటే దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ పట్టణ ప్రజలను కోరారు

సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టణాలకు కూడా విస్తరించాలని, దానికి మున్సిపల్ సంస్థల్లో కాంగ్రెస్ బలమైన ప్రాతినిధ్యం అవసరమని వివరించారు ముఖ్యంగా దేవరకొండ పట్టణంలో రోడ్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఇప్పటికే దేవరకొండ నియోజకవర్గంలో, పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, పరిశు భ్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వంటివి ఎమ్మెల్యే గారి నిరంతర ప్రయత్నాల ఫలితంగా జరుగుతున్నాయని, ఈ కృషిని మరింత బలోపేతం చేయడానికి మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెస్ ఆధిపత్యం అవసరమని వివరించారు



పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి పథంలో ఉన్న దేవరకొండను మరింత ఆధునిక, సుస్థిరమైన నగరంగా మార్చేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వృద్ధాప్య భద్రత వంటి పథకాలు పట్టణ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వీటిని మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చాలని ఆయన తెలిపారు

దేవరకొండ పట్టణ ప్రజలు తమ సమస్యలను గుర్తించి, అభివృద్ధి దిశగా అడుగులు వేసే కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. .

మోత్కూరు : ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య )



సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఈనెల 5న ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేయాలని టి.ఎస్ .యు. టి.ఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న పిలుపునిచ్చారు సోమవారం నాడు ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన యు. టి .ఎఫ్. మండల కమిటీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, పిఆర్సి కమిటీతో చర్చించి నివేదికలను పరిశీలించి మెరుగైన పిఆర్సీనీ ప్రకటించాలని, సకాలంలో డి.ఎల్. ఇవ్వక 5డిఏలు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వెంకన్న కోరారు.. ఈ సమావేశంలో. యు టి.ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య , స్థానిక నాయకులు తొర్ర ఉప్పలయ్య, బుగ్గయ్య, మల్లేశం, రవికుమార్ శ్రీను,క్రాంతి, ,ఉమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### -- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి ఫిబ్రవరి 02 ( వార్త వేదిక సూర్య )



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్, కట్టేదాన్ డివిజన్‌లో ఉన్న ఉద్దంగడ్డ, పల్లె చెరువు బస్తీల్లో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. బస్తీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, స్థానికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్ల పునరుద్ధరణ, నిరంతర తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం, కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే బస్తీలోని స్మశాన వాటికలో అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంట అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బస్తీల్లో గుర్తించిన సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేసి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,"ప్రజల కనీస అవసరాలను తీర్చడమే మా ప్రాధాన్యత. ప్రతి బస్తీలో మౌలిక వసతులు మెరుగుపడే వరకు విశ్రమించేది లేదు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ కాలనీ జల్లపల్లి ప్రాంతంలో ఎస్ ఎస్ ఎం అసోసియేట్స్ సమీపంలో గుంటతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు





మైలర్ దేవ్ పల్లి ఫిబ్రవరి 02 ( వార్త వేదిక సూర్య )

శ్రీరామ్ కాలనీ జల్లపల్లి ప్రాంతములో, ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని ఎస్ ఎస్ ఎం అసోసియేట్స్ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంట ప్రయాణికులకు పెను ప్రమాదంగా మారింది. ఈ మార్గం ద్వారా రోజూ వందల సంఖ్యలో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు వెళ్లే నేపథ్యంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.గుంట కారణంగా వాహనాలు అదుపుతప్పి పడిపోవడం, చిన్నపాటి ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళలు మరియు వర్షాకాలంలో గుంట కనిపించకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోందని స్థానికులు తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతూ ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గుంటను పూడ్చి రహదారి మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు, వాహనదారులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం: కరపత్రాల విడుదల

మైలర్ దేవ్ పల్లి ఫిబ్రవరి 02 ( వార్త వేదిక సూర్య )



అత్తాపూర్ సర్కిల్ మైలార్‌దేవుపల్లి డివిజన్ పరిధిలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల నేతలు సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు భాగస్వామిగా మారి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపల్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మద్దిలేటి, రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి అధ్యక్షులు ఈ. సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్, ఉపాధ్యక్షులు ఏ. రాజు, శ్రీను, కార్తీక్, రాజ్ కుమార్, పద్మ, సంతోష్, పుష్పమ్మ, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**యాదాద్రి భువనగిరి/ వార్త వేధిక సూర్య:-**



హైదారాబాద్ లోని తమ పార్టీ కార్యాలయంలో ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను భువనగిరి మాజీ ఎంపీ , బీజేపీ రాష్ట్ర ఉప అద్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు, బీజేపీ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి సుదగాని ఉదయ్ కిరణ్ గౌడ్ , బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలికి మిత్రుల ఆర్ధిక సహాయం

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**



పాఠశాల స్నేహితులంటే పాఠశాల వరకే కాదు ఆపద వస్తె ఏక్కడున్న , ఎప్పుడైనా చేయుతనిస్తాం అని నిరూపించారూ మానస విద్యా మందిర్ 2015-16 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు. మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని మానస విద్యా మందిర్ పాఠశాలలో చదువుకున్న 2015-16 వ బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమయంలో తమ తోటి మిత్రురాలు ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన పచ్చిమట్ల కావ్య తండ్రి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి పూర్వ విద్యార్థులంతా (స్నేహితులు) కలిసి 23,500 రూపాయల నగదు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. హాయ్, బాయి అంటూ పలకరించి వెళ్ళియే స్నేహితులున్న ఈరోజుల్లో చిన్ననాటి మిత్రులంతా కలిపి మిత్రురాలు తండ్రి కోసం సహాయం చేయడం పట్ల పలువురు వారిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రంలో విద్యార్థులు రాజు, హరికృష్ణ, వంశి, శ్రీకాంత్ రెడ్డి, వంశి, అజిత్ రెడ్డి,ఉదయ్,సాయి,కార్తీక్, భార్గవి,స్వాతి,కల్యాణి,పావని తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి వెయ్యి కోట్లు కేటాయించాలి.

**మోత్కూరు: ఫిబ్రవరి 02 (వార్త వేదిక సూర్య )**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 బిబి 2027 బడ్జెట్ లో చేనేత రంగానికి మొండి చెయ్యి చూపిందని,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సోమవారం నాడు మోత్కూరు లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత, జౌళి శాఖలకు (రెండిటికీ) రూ 5272 లు కోట్లు బడ్జెట్ లో కేటాయించినప్పటికీ, అధిక నిధులను (టెక్స్ టైల్స్) జౌళి రంగానికి మళ్లించి చేనేత రంగానికి కేవలం 200 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేనేత కార్మికులకు నేసిన వస్రాలకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జి.ఎస్.టి .పన్నుల భారంతో అమ్మకాలు లేక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల పరిపాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, హౌజ్ కం వర్క్ షెడ్, ఐసీఐసీఐ లోంబార్డ్, హెల్త్ ఇన్సరెన్స్, లాంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా, చేనేత సంక్షేమ బోర్డును కూడా ఎత్తివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు .చేనేత నుండి జౌళి శాఖను (టెక్స్ టైల్స్) రంగాన్ని వేరుచేసి, బడ్జెట్ ను సవరించి చేనేత పరిశ్రమ పరిరక్షణకు వెయ్యి కోట్లు కేటాయించి చేనేత రంగాన్ని కార్మికులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్య పరిష్కారంలో సి.పి.ఎం ముందంజ. .

**మోత్కూరు : ఫిబ్రవరి 02 ,(వార్త వేదిక సూర్య )**



ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఎం ముందంజలో ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, , జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ అన్నారు. సోమవారం నాడు బారాస బలపర్చిన సిపిఎం 8 వ, వార్డు అభ్యర్థి కూరపాటి జయమ్మ, రాములు కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు బీ ఫారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీలో బి.ఆర్.ఎస్. తో కలసి పోటీచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రేషన్ కార్డులు, పెన్షన్ , ఇందిరమ్మ ఇండ్లు, సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించామని పేర్కొన్నారు. మోత్కూరులో ఏరియా ఆసుపత్రి , ఆర్టీసీ బస్ డిపో,డిగ్రీ కళాశాల ,దీర్ఘకాళిక సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించామన్నారు. మున్సిపాలిటి లో అవినీతి లేకుండా ప్రజా పరిపాలన అందించడం కోసం బారాస బల పర్చిన 8వ,వార్డు అభ్యర్థిగా కూరపాటి జయమ్మ రాములు తో పాటు, మిగతా 11వార్డులలో సిపిఎం బలపర్చిన వార్డులలో బారాస అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరేడ్డి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,,8వ, వార్డు అభ్యర్థి కూరపాటి రాములు, జయమ్మ, మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ గెలుపు ఖాయం.

**మోత్కూరు: ఫిబ్రవరి 02 (.వార్త వేదిక సూర్య )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్తే మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచే కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించారు. 1వ వార్డు అభ్యర్థిగా పల్లెర్ల వెంకన్న, 2వ వార్డు కుర్మిళ ప్రమీల, 3వ వార్డు సుల్తాన్ మనోజ్ కుమార్, 4వ వార్డు కస్తూరి జ్యోతి, 5వ వార్డు మొగుళ్ల స్వాతి (సిపిఐ అభ్యర్థి పొత్తులో భాగంగా కేటాయించారు ) , 6వ వార్డు గడ్డం స్వప్న, 7వ వార్డు గనగాని శైలజ, 8వ వార్డు పన్నాల శ్రీవిద్య, 9వ వార్డు బీసు శ్రీకాంత్ గౌడ్, 10వ వార్డు వర్రె మహేందర్, 11వ వార్డు కారుపోతల వెంకన్న, 12వ వార్డు మెంట రమణ లను ప్రకటించారు అనంతరం ఆయా , అభ్యర్థులకు పార్టీ బి ఫారాలను అందజేశారు.

# మోత్కూరు మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగర వేయాలి. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్. .



**మోత్కూరు ఫిబ్రవరి 02 (వార్త వేదిక సూర్య)**



:మోత్కూరు మున్సిపాలిటీపై గులాబీ జెండాను ఎగరవేయడమే తమ లక్ష్యమని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించి ,ఆయా అభ్యర్థులకు బీ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. గతంలో బతుకమ్మ చీరల పంపిణీపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుతం ఎన్నికల ముందు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు, కెసిఆర్, ప్రజల్లోకి వెళితే , కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ పేరుతో నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలల్లో రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుందని, ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకొని, కారు గుర్తుపై ఓట్లు వేసేలా చేయగలిగితే విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మోత్కూరు మున్సిపాలిటీలో. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు కూడా గత రెండేళ్లుగా కావొస్తున్న నేటికీ పూర్తి చేయలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో నిర్వర్తించాలని కోరారు.. అనంతరం ప్రకటించిన అభ్యర్థుల జాబితా :1వ వార్డు అభ్యర్థి చొల్లేటి నరేష్, 2వ వార్డు అభ్యర్థి మర్రి మరియమ్మ, 3వ వార్డు నుండి సుల్తాన్ స్వామి, 4వ వార్డు నుండి కొండ శోభ సోమల్లు,5వ వార్డు నుండి కోక రేణుక బిక్షం, 6వ వార్డు నుండి దాసరి తిరుమలేష్, 7వ వార్డు నుండి దొంతోజు శ్రీలత , అభినయ శ్రీనివాస్. 8వ వార్డు అభ్యర్థి కూరపాటి జయమ్మ, రాములు. (పొత్తులో భాగంగా సిపిఎం కేటాయించారు) 9వ వార్డు అభ్యర్థి మన్నె బీమయ్య, 10 వ, వార్డు నల్ల మధు, 11వ, వార్డు నుండి పసల మరియన్న , 12 వ, వార్డు అభ్యర్థి కూరెళ్ళ పద్మ , పరమేష్ బరిలో నిలిపినట్లు కిషోర్ కుమార్ ప్రకటించారు. అనంతరం 12 వార్డులలో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా కృషి చేస్తే మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.. కాంగ్రెస్ నుంచి..... . బి.ఆర్.ఎస్ లో చేరిక. మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి కొంతమంది నాయకులు బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో బారాస మోత్కూరు , అడ్డగూడూరు మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ , కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపి రెడ్డి మేఘా రెడ్డి,, కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, బారాస యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేవూరి ధర్మేందర్ రెడ్డి , బయ్యని పిచ్చయ్య, గజ్జి మల్లేశం, అయోధ్య సత్యం గౌడ్, కొండ సోమల్లు, సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల సర్పంచులు సోమవారం సమావేశం ఏర్పాటు

**ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య)**



అనంతరం సర్పంచుల ఫోరం కమిటీని ఎన్నుకున్నారు. మండల సర్పంచుల పోరం అధ్యక్షులుగా అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సుర్వి మల్లేష్ గౌడ్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు కాకి శ్రీలత , టేకుల మంజుల , ప్రధాన కార్యదర్శి తంగెళ్ల వెంకటేశం ,కోశాధికారి కైరం కొండ స్వప్న ,సహాయ కార్యదర్శిలు అన్యాలపు నరేష్ , గుండబోయిన శిరీష, కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా బీఫారం అందుకున్న కౌన్సిలర్ అభ్యర్థి గట్టు మొగలయ్య ముదిరాజ్

**5 వ వార్డ్ లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**చౌటుప్పల్ ఫిబ్రవరి 2 వార్తా వేదిక సూర్య:**



చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి పరిధిలోని 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గట్టు మొగలయ్య ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) తరఫున నామినేషన్లు దాఖలు చేసి సోమవారం రోజున నేడు పార్టీ అధినేత ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా బి ఫారం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు శ్రీ తీన్మార్ మల్లన్న గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో బలమైన పోటీకి టీఆర్పీ సిద్ధమైందని అన్నారు మల్లన్న అవినీతికి వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగనుందని చౌటుప్పల్ మున్సిపాలిటీలో మార్పు కోరుకునే ప్రజల ఆశలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ ఎన్నికల్లో బలమైన పాత్ర పోషించబోతోందనీ పేర్కొంటూ వార్డు ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుమణి నాగరాజు గౌడ్, జెట్ట కృష్ణ , వేణు కుమార్ ముదిరాజ్, పాల్గొన్నారు .

## దంతూరి అంజమ్మకు నివాళులర్పించిన బార్ అసోసియేషన్

**వలిగొండ :ఫిబ్రవరి 2 (వార్తావేదిక సూర్య)**



వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య తల్లి దంతూరి అంజమ్మ దశదినకర్మకు హాజరై రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్,ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంజమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని,వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, ఏజీపీ సుక్కశ్రవణ్ కుమార్, కెమెరామదాసు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, పాల్వంచ జగతయ్య కొండూరు బాలరాజు, కూనూరు శ్రీనివాస్ అంజమ్మ కుమారులు దంతూరి సత్తయ్య, దంతూరి రాములు, దంతూరి లక్ష్మయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిక.

**మోత్కూరు ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య)**



మండలంలోని బాటిమట్ట గ్రామానికి చెందిన బారాస గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు, బూడిద అంజమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ బూడిద ప్రవీణ్ తో పాటు పలువురు సోమవారం నాడు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో పాటిమాట్ల సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ దండబోయిన సత్తయ్య మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, సీనియర్ నాయకులు గూండా రాములు, బండారి ప్రభాకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఇంటింటి ప్రచారం.

**మోత్కూరు: ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య )**



మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 11వ వార్డు బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రచారం పాత బస్టాండ్ వరకు ప బిజెపి అభ్యర్థిని పోచం సోమయ్య మద్దతుగా ప్రచారాన్ని గెలిపించాలని ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య , జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి ,మోత్కూరు మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ , స్థానిక నాయకులు సజ్జనం మనోహర్ పల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కటే నామినేషన్ ఉపసంహరణ. .

**మోత్కూరు ఫిబ్రవరి 02( వార్తా వేదిక సూర్య)** మోత్కూరు పూరపాలక సంఘం పరిధిలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా సోమవారం నాడు 9వ వార్డులో ఒక్క నామినేషన్ ఉపసంహరించుకున్నారని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు.

## బారాస జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డిని పరామర్శ. .

**మోత్కూరు.: ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య )**



గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో బాధపడుతున్న బారాస జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ని మాల మహానాడు మండల నాయకులు బోనగిరి సతీష్ కుటుంబ సతీ సమేతంగా సోమవారం నాడు పరామర్శించినట్లు సతీష్ ఒక ప్రకటనలో. తెలిపారు..

## మాజీ మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసన

**చౌటుప్పల్ ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య )**



మండల తెలుగుదేశం పార్టీ మరియు మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై అసభ్యంగా, అగౌరవంగా అనుచిత వాక్యాలు చేసిన వైసిపి మాజీ మంత్రి మరియు మాజీ శాసనసభ స్పీకర్ ఆంబటి రాంబాబు మరియు మాజీ మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చౌటుప్పల్ జాతీయ రహదారిపై వారి దిష్టిబొమ్మ దహనం చేశారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్, టీడీపీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ , మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారవుని అశోక్ గౌడ్,ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ,తెలుగుదేశం పార్టీ నాయకులు బొంగు బాద్షా, ఉపేంద్ర చారి,చెరుకు అశోక్, అంతటి కిష్టయ్య, గుర్రం యాదగిరి,ఆంజనేయులు,గోశిక పాండు, గొల్లపూడి దినేష్, కొమ్మరల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్ నోటీస్కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

**బిఆర్ ఎస్ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కాదు కాకి ఈశ్వర్ ముదిరాజ్**

**బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతాం,**

**చట్టం తన పని తాను చేస్తుంది**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మహేశ్వరం వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి, ని విమర్శించే స్థాయి.కాంగ్రెస్ పార్టీ కి సీట్ నోటీస్ కు పార్టీకి సంబంధం లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అన్నారు.మహేశ్వరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాట్లాడుతూ.బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి,విమర్శించే స్థాయి లేదన్నారు.చట్టం తన పని తాను చేస్తుందన్నారు.

గత పది సంవత్సరాలుగా కెసిఆర్, పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు,అందుతున్నాయన్నారు.గత 10 సంవత్సరాల మీ కాలంలో ఒక రేషన్ కార్డు. పేదలకు ఇండ్లు. ఉచిత కరెంట్. ఉచిత గ్యాస్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు . ఉచిత కరెంట్. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఇలా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేశాము. ఇవన్నీ గుర్తుంచుకొని ఇప్పటికైనా మా పార్టీ పైన విమర్శలు చేసే అధికారం ధర్నాలు చేయడం ప్రజలను ఇబ్బందికి గురి చేయడం. ప్రజలను మభ్య పెట్టనందుకు నిరసనలు. బి ఆర్ఎస్ పార్టీ మానుకోవాలని కానీ బి ఆర్ ఎస్ నాయకులకు కానీ కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే అధికారం లేదని సవాల్ విసిరారు. ఇంకా చెప్పుకుంటూ పోతే మహేశ్వరంగ్రామంలో,దేవాదాయ,ప్రభుత్వ భూములను కబ్జా చేసి లే అవుట్ వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మహేశ్వరం గ్రామంలో ఏమి అభివృద్ధిచేశారోచెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.మహేశ్వరం లో బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కబ్జాలు జరిగాయన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే ఇలాంటి అక్రమాలు ఇంకెన్నో బయటికి తీస్తారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మక్కై తన పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నారు. నేను ఓడిపోయిన ప్రజల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉంటానని కాకి ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి. దేవాదాయ చైర్మన్ అల్లె కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం ఏ జావిద్. అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోల్కొండ సాంబయ్య. పుట్ల గారి చందు. గదగూటి మహేందర్ ముదిరాజ్. కాకి మల్లేష్ ముదిరాజ్. మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల కేంద్రం కేసీ తండా గ్రామంలో విషాదం





**చెరువులో పడి ఇద్దరు విద్యార్థులు మృతి**

**విద్యార్థుల తల్లిదండ్రుల పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం కేసీ తండ గ్రామనికి చెందిన జాటవత్ రమేష్, కుమారుడు "కీర్తిశేషులు" రిషి 7 సంవత్సరాలు,సామి శంకర్, కుమారుడు "కీర్తిశేషులు" బద్రీనాథ్ 8 సంవత్సరాలు నిన్న జరిగిన సంఘటనలో ఈ ఇద్దరు చిన్నారులు చెరువులో జారిపడిన మృతి చెందడంతో కేసీ తాండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కేసీ తాండ గ్రామం చేరుకొని చిన్నారుల మృతదేహాల పై పులా మాలలు వేసి శోకసంద్రంలో మునిగిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సిపిఎం

వలిగొండ:ఫిబ్రవరి 2 (వార్తా వేదిక సూర్య)




బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక,కర్షకులతో పాటు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు సోమవారం రోజున సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రాజయ్య,స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు మరొకవైపు వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మాత్మ గాంధీ పేరును తొలగించడమే కాకుండా కార్పొరేటు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాన్ని విబి.జీ రాంజీ అనే పేరును తీసుకువచ్చిందని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని, దీనికి వ్యతిరేకంగా 12వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మికులతో పాటు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కల్కూరి రామచందర్,దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల

## ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది

దేవరకొండ ఫిబ్రవరి 2 ( వార్త వేదిక సూర్య):-



కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన ఆనంద్ తోపాటు 50మంది బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లలో కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసే ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.రెండేళ్లలో పైసా పని చెయ్యని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ హయంలో కేసీఆర్ నాయకత్వంలోనే దేవరకొండ అభివృద్ధి జరిగింది అని ఆయన తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 100కోట్లతో మున్సిపాలిటీలో అనేక పనులు చేపట్టాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, 2వ వార్డు అభ్యర్థి పొట్ట మురళి, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసీరామ్, వడత్య బాలు,శ్రీను,నేనావత్ నాగార్జున, పెద్దయ్య,అందుగుల సైదులు, కొమ్ము ఉదయ్,తదితరులు పాల్గొన్నారు

**-రెండేళ్లలో పైసా పని చెయ్యని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి**

**-దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన ఆనంద్ తోపాటు 50మంది బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.**



# మహిళలు చదువుతో పాటు అన్ని రంగాలల్లో ఉండాలి

**కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్**

సికింద్రాబాద్ జనవరి 02(వార్త వేదిక సూర్య)

మహిళలు చదువుతో పాటు అన్ని రంగాలల్లో ఉండాలని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. సోమవారం మారేడపల్లి షెనాయ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన అస్మిత లీగ్ 2025-2026 ఖేలో ఇండియా జిఓఐ టెన్నిస్ బాల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జి శ్రీనివాస్, డాక్టర్ లతీఫ్ రాష్ట్ర సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు

# కేసి తండాలో విషాదం

**కొత్వాల్ చెర్వులో ఈతకు వెళ్లి ఇద్దరూ విద్యార్థులు మృతి**

మహేశ్వరం వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల పరిధిలోని కొత్వాల్ చెర్వు (కేసీ) తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండా పక్కనే ఉన్న చెర్వులో ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు చెర్వులో మునిగి మృతి చెందారు.స్థానికుల కథనం ప్రకారం, రిషి, బద్రినాథ్ అనే విద్యార్థులు మరో బాలుడితో కలిసి చెర్వులో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో రిషి, బద్రినాథ్ లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన మూడో బాలుడు భయంతో అక్కడి నుంచి ఇంటికి పరుగెత్తి విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 6 గంటల సమయంలో ఇద్దరి మృతదేహాలు చెర్వులో నుండి వెలికితీశారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలను పరామర్శించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాలరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు.

మోత్కూరు: ఫిబ్రవరి 02 (వార్తా వేదిక సూర్య )



మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నాడు పాటిమట్ల గ్రామంలో బాలరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి బాలరాజుకు ఎమ్మెల్యే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్

యాదాద్రి భువనగిరి/ వార్త వేధిక సూర్య:-



ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.

# అక్కా... నీ ఓటు నాకే ....

**ఆశీర్వదించండి... వార్డును అభివృద్ధి చేస్తా...**

**6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గంజి జయమ్మ గణేష్**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 2 ( వార్త వేదిక సూర్య )





తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని 6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గంజి జయమ్మ గణేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తమ అమూల్యమైన ఓటును చేయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అన్న నమస్తే. అక్క బాగున్నావా అంటూ ఆప్యాయశీగా పలకరించారు . తనదైన వినూత్న శైలితో అందర్నీ పలకరిస్తూ నమస్తే అంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వార్డ్ ఇంచార్జ్ తడక రమేష్ , నాయకులు తాటి నరసింహ , దుద్యాల పాపయ్య, తడక వెంకటేశం , కొండ శివ, గంజి కార్తీక్ , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి

యాదాద్రి భువనగిరి/ వార్త వేధిక సూర్య:-




హైదారాబాద్ లోని జూబ్లి హిల్స్ లో తమ ఇంట్లో ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ సంజీవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.



# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..

ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.


పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖుణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..






శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయుల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది





చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.

పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.

# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు










ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.

ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.

అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.

ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.







# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..



కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించదు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.



# సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద సమంత-రాజ్..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతగురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'ఏమాయ చేశావే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది.. ఇండస్ట్రీకి వచ్చిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ రేంజ్‌కి వెళ్లిపోయింది. ఇక అక్కినేని హీరో నాగచైతన్యతో ప్రేమలో పడి అతన్నే మ్యారేజ్ చేసుకున్న ఈ బ్యూటీ ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకొని విడిపోయారు. ఆ తర్వాత రీసెంట్‌గా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో పెళ్లిపీటలెక్కింది. కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో యోగా ఆశ్రమంలో ఉన్న లింగ భైరవి ఆలయంలో వీరి పెళ్లి జరిగింది. ఇక మ్యారేజ్ తర్వాత మళ్లీ తమ ప్రొఫెషనల్ వర్క్‌లో బిజీ అయిపోయింది సమంత. 'శుభం' సినిమాతో నిర్మాతగా సక్సెస్ అందుకున్న సామ్ ఇప్పుడు 'మా ఇంటి బంగారం' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకు కూడా సామ్‌నే నిర్మాతగా వ్యవహరిస్తోంది. దీనికి లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఇందులో బాలీవుడ్ ప్రముఖ నటుడు కాంతార విలన్ గుల్షన్ దేవయ్య, దివ్యేందు కీలక పాత్రలో నటిస్తున్నారు.ఇదిలా ఉంటే.. తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సమ్మక్క సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అని మనందరికీ తెలిసిందే. ఈ జాతరకు భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) సమర్పించుకుంటారు. ఈ క్రమంలో కొత్తగా పెళ్లి అయిన సమంత-రాజ్ నిడిమోరు కూడా సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్నట్లు ఓ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. సమంత పసుపు పచ్చ చీర కట్టుకొని ఉండగా రాజ్ మాత్రం వైట్ కలర్ ధోతిలో ఉన్నాడు. ఇక వీరిద్దరిపై పసుపు కుంకుమ పడి ఉంది. ప్రస్తుతం ఇందుకు సంబధించిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారగా.. ఇది ఏఐ ఫొటో అని కామెంట్స్ చేస్తున్నారు.

# 'డబుల్' హ్యాపీలో రామ్‌చరణ్..



కవలల రాకతో మెగా ఫ్యామిలీలో సంతోషాలు వెల్లివిరిశాయి. రామ్‌చరణ్-ఉపాసనలకు జనవరి 31న రాత్రి బాబు, పాప పుట్టాడని చిరంజీవి సోషల్ మీడియా వేదికగా గుడ్‌న్యూస్ చెప్పాడు. తాజాగా ఈ శుభవార్తను చరణ్-ఉపాసన దంపతులు ఓ స్పెషల్ ఫోటో ద్వారా తమ అభిమానులతో పంచుకున్నారు. బాబు, పాప పుట్టారన్న విషయాన్ని మీతో పంచుకోవడం సంతోషంగా ఉంది. ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడిని కలిగి ఉన్నందుకు చాలా ఆనందంగా ఉంది. మన జీవితంలో మహిళలే గొప్ప బలం. మాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన అభిమానులకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కు భార్య గర్భంతో ఉన్నప్పుడు దిగిన ఓ ఫోటోను జత చేశారు.

అందులో చరణ్ దంపతులు బ్లాక్ డ్రెస్ ధరించగా.. రెండు శునకాలను పట్టుకుని ఠీవీగా నిల్చున్నారు. కాగా రామ్‌చరణ్, ఉపాసన 2011 డిసెంబర్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. 2012 జూన్‌లో పెళ్లి చేసుకున్నారు. వీరికి 2023లో కూతురు క్లీంకార జన్మించింది. ఇప్పుడు క్లీంకారతో ఆడుకునేందుకు మరో బుజ్జి పాపాయి, బుడ్డోడు కుటుంబంలో చేరారు.

# టాలీవుడ్ సీనియర్ నటుడు కన్నుమూత..

## నెలరోజుల క్రితమే కొడుకు మృతి



టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ నటుడి మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. 350కి పైగా సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కలకోట రఘునాథరెడ్డి (56) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ నటుడి మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. 350కి పైగా సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కలకోట రఘునాథరెడ్డి (56) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. శనివారం (జనవరి 31) రాత్రి గుండెపోటుతో కన్నుమూశారని తెలిపారు. నెలరోజుల క్రితమే ఆయన కొడుకు కూడా గుండెపోటుతోనే చనిపోవడం గమనార్హం. కుమారుడిని కోల్పోయిన బాధతోనే ఆయన దీర్ఘఆలోచనలో పడ్డారని, ఆ ఆవేదనతోనే గుండెపోటుకు గురై మరణించినట్లు తెలుస్తోంది. 1970, జనవరి 1న జన్మించిన రఘునాథరెడ్డి ఉమ్మడి కృష్ణాజిల్లా విజయవాడ నివాసి. ఆయన భౌతిక కాయానికి నటి శివపార్వతి నివాళులు అర్పించారు. సీనియర్ నటుడు, ఎన్నో సహాయపాత్రలు చేసిన వ్యక్తి మరణిస్తే టాలీవుడ్ పట్టించుకోకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రఘునాథరెడ్డి కలిసుందాం రా, ఒసేయ్ రాములమ్మ, ఇంద్ర, డాన్, తమ్ముడు, రాయలసీమ రామన్న చౌదరి, మల్లీశ్వరి, సంక్రాంతి, శ్రీరామరాజ్యం, భద్ర తదితర సినిమాల్లో నటించారు. శోభన్ బాబు హీరోగా నటించిన సర్పయాగం సినిమాతో ఆయన ఇండస్ట్రీకి నటుడిగా పరిచయమయ్యారు. రఘునాథరెడ్డి చివరిగా 2018లో సుమంత్ హీరోగా చేసిన సుబ్రహ్మణ్యపురంలో నటించారు.

# అరిచి అరిచి గొంతు పోయిందన్న శ్రీలీల..



'పెళ్లి సందఢ' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల తక్కువకాలంలోనే టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. స్టార్ సినిమాలతో అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో దూసుకు పోతోంది. అయితే కొంతకాలంగా తనకు హిట్ల కంటే ఫ్లాపులే ఎక్కువవుతున్నాయి. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు హిందీలోనూ కార్తీక్ ఆర్యన్‌తో ఓ సినిమా చేస్తోంది. అలాగే ధనుష్ సినిమాలోనూ హీరోయిన్‌గా నటించే ఛాన్స్ కొట్టేసింది. ఇకపోతే సినిమాలతో పాటు ఈవెంట్స్‌కు కూడా హాజరయ్యే

ఈ బ్యూటీ తాజాగా ఓ కాలేజీ ఫెస్ట్‌కు వెళ్లింది. నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఫంక్షన్‌కు హాజరై సందడి చేసింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ.. మిమ్మల్ని చూసిన జోష్‌లో అరిచి అరిచి గొంతు పోయిందంది. అందుకు అక్కడున్న అబ్బాయిలు.. అయితే డ్యాన్స్ చేయమని అరిచారు. అది విన్న శ్రీలీల.. నిజంగా పెళ్లాన్ని అడిగినట్లు అడిగారు, డ్యాన్స్ చేద్దాం.. కమాన్ అంటూ పాజిటివ్‌గా స్పందించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# కోలీవుడ్ డైరెక్టర్‌తో వరుణ్ తేజ్ కమర్షియల్ మూవీ



వరుస పరాజయాలతో సతమతమవుతున్న మెగా హీరో వరుణ్ తేజ్ , ఈసారి ఎలాగైనా సక్సెస్ ట్రాక్ ఎక్కాలని పట్టుదలతో ఉన్నాడు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కొరియన్ కనకరాజు' చిత్రంపై ఆయన ఆశలు పెట్టుకున్నాడు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా కొరియన్ పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సీన్లు, తమన్ అందించిన భయపెట్టే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, వరుణ్ తేజ్ వైలెంట్ లుక్ ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. హారర్ కామెడీ జానర్‌లో సరికొత్త కొరియన్ టచ్‌తో వస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది వేసవి కానుకగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, వరుణ్ తేజ్ తన తదుపరి చిత్రం కోసం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో చేతులు కలపబోతున్నారనే వార్త నెట్టింట సంచలనంగా మారింది. 'జవాన్'తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అట్లీ, వరుణ్ తేజ్ కోసం ఒక భారీ కమర్షియల్ యాక్షన్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కాంబినేషన్ గురించి తెలిసిన నెటిజన్లు 'ఇదెక్కడి మాస్ కాంబో మామా!' అంటూ సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఒకవేళ ఇది నిజమైతే, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ కానుంది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' షూటింగ్ పనుల్లో బిజీగా ఉండగా, ఇందులో 'మిరాయ్' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. రొటీన్ ఇండియన్ హారర్ కథలకు భిన్నంగా, అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రం వరుణ్ తేజ్ కెరీర్‌కు మైలురాయిగా మారుతుందని అంతా అనుకుంటున్నారు.

# అత్యంత సవాలుతో కూడిన పాత్ర




అదితి రావ్ హైదరీ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. గతంలో 'రాక్‌స్టార్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఆమె, ఇప్పుడు ఇమ్తియాజ్ అలీ క్రియేట్ చేసిన 'ఓ సాథీ రే' ద్వారా ఆయనతో కలిసి పని చేస్తోంది. నెట్‌ఫ్లిక్స్ నిర్మాణంలో వస్తున్న ఈ పీరియాడికల్ లవ్ స్టోరీపై అదితి స్పందిస్తూ.. ఇమ్తియాజ్ అలీతో పనిచేయాలనే తన చిరకాల కోరిక ఈ సినిమాతో నెరవేరిందని వెల్లడించింది. ఈ మూవీ షూటింగ్ సమయంలో ఇమ్తియాజ్ అలీ పనితీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని అదితి పేర్కొంది. "ఇమ్తియాజ్ మానిటర్ వైపు కూడా చూడరు, నేరుగా నటుల వైపు చూస్తూ సీన్ ఎలా వస్తుందో గమనిస్తారు. ఆయన ఎనర్జీ, అప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేసే తీరు నటిగా నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది" అని తెలిపింది. 'ఓ సాథీ రే' భావోద్వేగపరంగా చాలా లోతైన కథ అని, తన కెరీర్‌లో ఇది అత్యంత సవాలుతో కూడిన పాత్ర అని ఆమె చెప్పుకొచ్చింది. అయితే ఇలాంటి క్లిష్టమైన పాత్రలు చేయడమే ఒక నటిగా తనకు గొప్ప సంతృప్తిని ఇస్తుందని అదితి స్పష్టం చేసింది. ఇక ఈ సినిమాలో తన కో-స్టార్స్ గురించి కూడా అదితి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'గర్ల్ ఆన్ ఏ ట్రైన్' తర్వాత మళ్ళీ అవినాష్ తివారీతో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఒక మంచి స్నేహితుడని తెలిపింది.

# కొత్త మూవీతో వచ్చేస్తున్న సుహాస్



మరో సరికొత్త మూవీతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నాడు హీరో సుహాస్. కొత్త దర్శకుడు గోపీ అచ్చర దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 'హే భగవాన్' అనే క్యాచీ టైటిల్‌తో రాబోతున్నది. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్', 'లిటిల్ హార్ట్స్' సినిమాలతో యూత్‌ను ఎట్రాక్ట్ చేసిన యంగ్ బ్యూటీ శివాని నాగరం ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా.. త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేయబోతుండగా.. అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేసి ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. ఇందు లో భాగంగానే తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తూ మరో సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'హే భగవాన్' మూవీ ఫిబ్రవరి 20న రిలీజ్ కాబోతున్నట్లు తెలుపుతూ.. 'ఇది ఫెబ్ మంత్ కాదు.. ఫన్ మంత్' అనే ఇంట్రెస్టింగ్ క్యాప్షన్‌ను జత చేశారు. వీకే నరేష్, వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ, అజయ్ ఘోష్, స్రవంతి చొక్కారపు తది తరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# భయపెట్టేలా నవీన్ చంద్ర 'హనీ' ట్రైలర్



నవీన్ చంద్ర, దివ్యా పిళ్లై ప్రధాన పాత్రల్లో నటించిన సైకలాజికల్ హారర్ సినిమా 'హనీ'. కరుణ కుమార్ దర్శకుడు. ఓవీఏ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించారు. శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఫిబ్రవరి 6న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలోనే ఆదివారం ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఇది భయపెట్టేలా ఉండటం విశేషం.నిజ జీవిత సంఘటనల ప్రేరణతో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ అంశాలతో 'హనీ' మూవీ తీశారు. ఈ మూవీలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితర ఇతర కీలక పాత్రలు పోషించారు. సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో దీన్ని తెరకెక్కించారు. ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ దేవత వాహనంగా పిల్లిని చూపించారు. ఇది ఎవరి దగ్గర ఉంటే అందరూ వాళ్లకు దాసోహం అవుతారనే పాయింట్ చెప్పుకొచ్చారు. ఇది ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY,and Printed at SURYADIGITALPRINTERS,H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI No: TGTEL/25/A0305,Cell:9985389183. Email Id:vaarthavedhikasurya2025@gmail.com